29.01.2004

ఆర్‌బిఐ /2004/30

డిసిఎమ్(ప్లానింగ్) నెం. 874/10.36.00/2003-04

ఛైర్మన్, ఎస్‌బిఐ

మేనేజింగ్ డైరెక్టర్, అసోసియేట్ బ్యాంకులు

జాతీయం చేసిన బ్యాంకుల ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌లకు

అధ్యక్షులు/ప్రయివేటురంగ బ్యాంకులు/విదేశీ బ్యాంకులు

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు/స్థానిక ప్రాంతీయ బ్యాంకుల సిఇఓలు.

ఆర్యా

**కౌంటర్ల దగ్గర నోట్లు లెక్కించే యంత్రాలు సదుపాయం**

ప్రజాహితంకోరి బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని సెక్షన్ 35ఎ ప్రకారం అన్ని వాణిజ్య బ్యాంకుల శాఖలను నోట్లను పిన్నుకొట్టని స్థితిలో జారీ చేయమని/అంగీకరించమని తే.7.11.2001న ఆర్‌బిఐ నిర్దేశం (డిబిఓడి నెం. డైర్ బిసి 43/13-3-00/2001-2002) జారీ చేసింది. ఆ నిర్దేశంలోనే, వినియోగదార్లు జారీ చేసిన నోట్ల సంఖ్యను కచ్చితంగా ధ్రువీకరించుకొని సంతృప్తి చెందుడానికని, రెండు వైపులా సంఖ్య కనిపించే నోట్లు లెక్కించే యంత్రాలను చెల్లింపు కౌంటర్ల వద్ద ఉంచమని సూచించాం.

మాకు ప్రజల నుంచి నోట్లు లెక్కించే యంత్రాలు ఎన్నో శాఖల్లో లేవని ఫిర్యాదులు వచ్చాయి. ...టట్టి మీరు వినియోగదారుల ఉపయోగంకోసం తగిన సంఖ్యలో నోట్లు లెక్కించే యంత్రాలను ...ఖల్లో కౌంటర్ల దగ్గర ఉంచి వినియోగదారుల మనసుల్లో విశ్వాసం పెంపొందించాలి.

దయచేసి అందినట్లు తెలపండి.

మీ విధేయుడు

**(విఆర్‌గయక్వాడ్)**

చీఫ్ జనరల్ మేనేజర్